

# గద్దెలపైకి సమ్మక్క

**అంగరంగ వైభవంగా వనదేవతల జాతర**

కారేపల్లి,ఫిబ్రవరి 22,ప్రజాజ్యోతి: అంగరంగ వైభవంగా వనదేవతల జాతరతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది జమాల్లపల్లి. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామ పరిధిలోని జమల్లపల్లి శివారు గుట్టపై వెలసిన సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతర పేరేపల్లి గ్రామ ఆదివాసి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.మొదటి రోజున గద్దల పైకి పగిడిద గోవిందరాజులు దర్శనం ఇవ్వగా..రెండవ రోజు సారలమ్మను అత్యంత భక్తి శ్రద్దల మధ్య గద్దల పైకి తీసుకువచ్చారు.మూడవ రోజైనా గురువారం సమ్మక్క తల్లిని శివసత్తులు నాట్యమాడగా!డీజే చప్పుళ్ల మధ్య బాలుర కేరింతల మధ్య ప్రత్యేక వనం నుండి ఆ సమ్మక్క తల్లిని గద్దేల పైకి ఆహ్వానించిన తీరుతో సామాన్యులు సైతం నృత్యంతో పరవశించ సాగారు.సుమారు నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతర మహోత్సవాలు గద్దెలపై కొలువుదీరిన వనదేవతల ప్రత్యేక పూజల అనంతరం 24 వ తారీఖున జాతర ముగింపు వేడుకలు జరగనున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారులు బత్తుల సీతారామమ్మ, ఆలెం సుగుణ,ఆలెం పద్మ,అజ్మీర్ లక్ష్మి, కమిటీ సభ్యులు బచ్చుల లక్ష్మీనారాయణ,అలెం గురవయ్య, యదల్లపల్లి శ్రీను,పులసమ్ రాజశేఖర్,అలం రాంబాబు,ధనసరి శ్రీనివాస్,దానసరి బిక్షపతి,జబ్బా శ్రీను,ఈసాల వీరన్న,అలెం నాగేశ్వరరావు,అలెమ్ కోటేశ్వరరావు,అలెం కోటయ్య,పులసం వెంకటేశ్వర్లు, అలెన్ గోపయ్య,అజ్మీర రాములు,అలెం చంద్రయ్య, అలెం లింగరాజు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.




శుక్రవారం 23-2-2024 పేజీలు : 6

# అన్ని ఉద్యోగాల కంటే వ్యవసాయ ఉద్యోగమే సంతృప్తి

**- గిట్టుబాటు ధర కోసం కోల్డ్ స్టోరేజీల నిర్మాణాలు రైతులకు మేలు**

**- భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):** ప్రపంచంలోనే అన్ని ఉద్యోగాల కంటే వ్యవసాయ ఉద్యోగమే ఎంతో సంతృప్తిని ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ని ఉద్యోగాలు ఉన్నప్పటికీ వ్యవసాయం చేసే ఉద్యోగమే మనశ్శాంతిని ఇస్తుందన్నారు. అమెరికాలో ఐటీ ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా స్వగ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించారు. అక్కడ పది లక్షలు వచ్చినా ఇక్కడ రెండు లక్షలు వచ్చిన సంతృప్తిగా ఉంటుందన్నారు. దేశానికి వెన్నెముక రైతేనని పునరుద్ఘాటించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే దిశగా పనిచేస్తుందని గుర్తు చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం కోల్డ్ స్టోరేజీలు ఎంతో మేలన్నారు. వ్యవసాయ రంగంలో తెలంగాణ భారతదేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. తన చిరకాల వాంఛ అయిన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా రైతంగంతో పాటు వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల రైతుల పంటలను కాపాడుతానన్నారు. వరి, మిర్చితోపాటు ఈ రెండు నియోజకవర్గాల్లో పామాయిల్ సాగును కూడా విస్తరింప చేయాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కోల్డ్ స్టోరేజ్ ను నిర్మించిన నిర్వాహకులు చావా శ్రీనివాసరావును రైతుల పక్షాన మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, మాలోతు రాందాసు నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పంజాబ్ రైతులపై హర్యానా పోలీసుల కాల్పులను ఖండించండి

**వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**



**కూసుమంచి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి** సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో హర్యానా పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్టు హంతక స్వభావంతో అత్యంత కరకషంగా జరిపిన కాల్పులలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభకరన్ సింగ్ మరణించాడు. ఈ నరహంతకు దాడిని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ కాల్పులను నిరసిస్తూ గురువారం కూసుమంచి మండల కేంద్రంలో గురువారం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసనను తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసులను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేశారు.స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతుల పండించిన పంటకు ఎం ఎస్ పి అంటే రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని రుణ విమోచన చట్టం తీసుకురావాలని విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిక్ ఉపసంహరించుకోవాలని ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతంగ పోరాటం మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమానుషంగా కాల్పులు చేయడం కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలకు నిదర్శనమని, ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటం సందర్భంగా మూడు నెలల సాగు చట్టాల ఉపసంహరణకు రైతుల పంటలకు ఎం ఎస్ పి ఇస్తామన్న నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయమేనా ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి నిర్బంధం ద్వారా అణిచివేత ద్వారా ఉద్యమాన్ని ఆపాలనుకోవడం ఫాసిస్ట్ ఆలోచన తప్ప వేరు కాదని తెలంగాణ రైతు సంఘం పేర్కొన్నది శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడు గన్యా నాయక్, హరిలాల్, ఎ.ఐ.టీ.యూ.సీ. జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్, రాష్ట్ర వ్యవసాయ కూలీ సహాయ కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, ప్రజా రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాకుల శివలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మడి హనుమంతరావు,పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేసిన ఎస్ఐ

**- సేవ కార్యక్రమాల్లో యువత పాల్గొనాలి - జిల్లా కమిటీ సభ్యులు:రావులపాటి నాగరాజు**



బోనకల్, ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి:మండల పరిధిలోని రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులను ఎస్సై కె మధుబాబు చేతుల మీదగా అందజేయడం జరిగింది. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఎక్కువ శాతం మార్కులు సాధించాలని భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు.విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉన్నదని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రావులపాటి నాగరాజు మాట్లాడుతూ డివైఎఫ్ఐ భగత్ సింగ్, చేగువేరా, స్ఫూర్తితో యువకుల సమస్యలపై పోరాడుతుందని మీరు కూడా ప్రశ్నించే తత్వం అలవరించుకోవాలని పేర్కొన్నారు.రావినూతల దామాల పుల్లయ్య మాట్లాడుతూ రావినూతల స్కూల్లో చదువుతున్న పత్తి విద్యార్థి ర్యాంకులు సాధించాలని అందుకు అనుగుణంగా మీ ప్రణాళిక ఉండాలని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సువర్ణ బాబు, బ్లూ కోట్ డి కృష్ణ పోలీస్ సిబ్బంది శేఖర్, రావినూతల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వరరావు, హై స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది ఎం శ్రీనివాసరావు, సిహెచ్ కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, గుగులోతు నరేష్, డివైఎఫ్ఐ నాయకులు ధరావత్ హరి, మరీదు, వెంకీ, గుగులోత్ గణేష్, గుగులోత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం పై కాల్పులు నిరసించిన బ్రాహ్మణపల్లి గ్రామ రైతులు

**బోనకల్, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి:**
హర్యానా,పంజాబ్ సరిహద్దులో మద్దతు ధర చట్టాన్ని చేయాలని ఆందోళన చేసిన రైతులపై కాల్పులు జరిపి 23 సంవత్సరాల శుభకరణ్ సింగ్ ను హత్య చేశారని బ్రాహ్మణపల్లి రైతు లపై కేంద్ర ప్రభుత్వం కాల్పులను నిరసిస్తూ చనిపోయిన యువ రైతుకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.మోడీ ప్రభుత్వం వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు జరపకపోవడంపై ఆందోళన చెందిన రైతులు ఉద్యమించడం న్యాయబద్ధమైనది. తమ మాట నిలుపుకొకుండా ప్రభుత్వం కాల్పులు జరిపి క్రూరంగా వ్యవహరించడాన్ని బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.కొవ్వొత్తులతో జోహార్లు అర్పించారు.వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే మద్దతు ధర చట్టం చేసి ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ పోరాట అమరవీరుల స్తూపం దగ్గర జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు చావా వీరభద్రం ,ఏలూరు రమేష్, జిలుగు వెంకటేశ్వరరావు, ఏలూరు కిషోర్ , మండల కృష్ణారెడ్డి, రావుల లక్ష్మారెడ్డి , గాదె జనార్దన్ రెడ్డి, బెజవాడ రామారావు, చావా గోపి ,పేరాల గురునాదం, జిలుగు వెంకటేశ్వర్లు, బెజవాడ కృష్ణ, గాలికోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# హర్యానా రైతులపై కాల్పులు జరపడాన్ని ఖండించండి

**కమ్మ కోమటి నాగేశ్వరరావు, రేపాకుల శివలింగం**



**తిరుమలయపాలెం, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి :**
దేశానికి అన్నం పెట్టే రైతుల మీద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఆశవికంగా కర్కశంగా కేంద్ర పోలీసు బలగాలచే కాల్పులు జరపటం రబ్బర్ బుల్లెట్ల తో యువరైతు మరణించటం సిగ్గుచేటని . బిజెపి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఆసన్నమైనదని హర్యానా రైతులపై కాల్పులు జరిపి సునకానందం పొందుతున్న నరేంద్ర మోడీకి రోజులు దగ్గర పడ్డాయని బిజెపి పార్టీని పాతాళంలోకి తొక్కే వరకు రైతులు విశ్రమించేదిలేదని. హర్యానా రైతులపై జరిగిన కాల్పులకు నిరసనగా తిరుమలాయపాలెం మండలం తిమ్మక్కపేట గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది ఈ కార్యక్రమం నీ ఉద్దేశించి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు. అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర నాయకుడు రేపాకుల శివలింగములు మాట్లాడుతూ నిన్న సాయంత్రం హర్యానా పంజాబ్ సరిహద్దులలో పోలీసులు కర్కశంగా జరిపిన కాల్పుల్లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువరైతు శుభకరం సింగం మరణించడం జరిగిందని వెంటనే ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి రైతు కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని. గతంలో నరేంద్ర మోడీ నల్ల చట్టాలను రద్దు చేస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా తిరుమలాయపాలెం మండల నాయకుడు సుంచు వెంకన్న అధ్యక్షతన జరిగినది. తిమ్మక్కపేట సర్పంచి చుంచు రాములు, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, రైతులు దుబ్బాకుల పిచ్చయ్య, చుంచు బిక్షం, రాగం రాజు, చుంచు ఎల్లయ్య, సంద్ర నరేష్, చుంచు వీర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మరో జన్మను ప్రసాదించిన భట్టి విక్రమార్క కు పాలాభిషేకం

**ముదిగొండ, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి)**



ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన కళాకారుడు చట్టు నగేష్ సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు, విషయం తెలుసుకున్న బాణాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సమాచారం ఇవ్వటంతో వెంటనే స్పందించిన భట్టి విక్రమార్క హాస్పిటల్ అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం చేపించాడు, పూర్తిగా కోరుకున్న చట్ట నగేష్ భట్టి విక్రమార్క చేసినటువంటి సహాయాని గుర్తుచేసుకొని గ్రామ కాంగ్రెస్ నాయకుల సహాయంతో భట్టి విక్రమార్క కి గురువారం రోజున వైయస్సార్ విగ్రహం నందు భట్టి విక్రమార్క ఫోటోకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నం పూర్ణచంద్రరావు, ఆవుల పెద్దపిరెడ్డి, మరికంటి వెంకటేశ్వర్లు, ఆవుల లక్ష్మా రామారెడ్డి, తేజావత్ ధర్మానాయక్, మరికంటి బాబు, మరికంటి వీరబాబు,గుండాల వెంకటప్పయ్య, బొడ్డు బొందయ్య, శీలం శీను, కారంగి సాయి, యువ నాయకుడు అబ్దుల్ సలాం, కృష్ణ మహేంద్ర, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# కరోనా లాంటి మహమ్మారులు ఎన్నొచ్చినా.. నాగలి ఆగలేదు

**వ్యవసాయం గొప్పతనాన్ని క్షుణ్ణంగా వివరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):**



ప్రపంచాన్ని కకావికలం చేసినా కరోనా లాంటి మహమ్మారులు ఎన్నొచ్చినా.. రైతు నాగలి మాత్రం ఎప్పుడూ ఆగలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయంపై ప్రత్యేకంగా మాట్లాడారు. కరోనాతో పాటు ఎన్ని ఇబ్బందులు వచ్చినా భారతదేశం రైతుదేశం కావడంతో వాటన్నిటిని తట్టుకొని నిలబడిందని గుర్తుచేశారు. రైళ్లు, బస్సులు, విమానాలు ప్రతిఒక్కటీ స్తంభించిపోయినప్పటికీ రైతు నాగలి మాత్రం ఎప్పుడూ ఆగలేదన్నారు. మన సాంస్కృతి, సాంప్రదాయంతో పాటు వ్యవసాయానికి ఏది దీటు రాదన్నారు. వ్యవసాయం అంటే స్థిరమైన అభివృద్ధి, సంతృప్తి, మనశ్శాంతితో పాటు రైతు కుటుంబాలు జయదీవ్యమానంగా ఉంటాయని రైతు గొప్పతనాన్ని మంత్రి వివరించారు. రైతులు కొత్తగా ఏఏ పంటలు వస్తున్నాయో తెలుసుకొని, ఆయా పంటలను సాగు చేయాలని పంటల ప్రాముఖ్యతను క్షుణ్ణంగా వివరించారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

పెనుబల్లి, ఫిబ్రవరి22,(ప్రజాజ్యోతి): చలో ఢిల్లీ రైతుల కార్యక్రమంలో



రైతులపై హర్యానా పోలీసులు కాల్పులు చేయడం, యువ రైతు మృతి పట్ల నిరసిస్తూ గురువారం సిపియం మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మను వియం బంజర రింగ్ సెంటర్ నందు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ల పరిష్కారానికి రైతులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందే అన్నారు. కేంద్ర మంత్రుల బృందం తో జరిగిన నాలుగో విడత చర్చలు విఫలం కాగా, రైతులు తన ఢిల్లీ చలో ర్యాలీని తిరిగి చేపట్టడంతో, పంజాబ్, హర్యానా సరిహద్దులైన ఖనౌరీ, శంభు పాయింట్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొందన్నారు. ఖనౌరీలో రైతులపై హర్యానా పోలీసులు విరుచుకుపడ్డారుని, తీవ్రంగా గాయపడిన ముగ్గురు రైతులను స్థానికులు సమీపంలోని రాజేంద్ర అసుపత్రికి తరలించారని, అప్పటికే శుభక్కరమ్(21) మృతి చెందాదరన్నారు.పంటలకు మద్దతు ధర కావాలని రైతులు శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని కాల్పులు చేయటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొమ్మినేని సుధాకర్, గాయం తిరుపతిరావు, వ్య కా సం నాయకులు బీరెల్లి లాజరు, కొప్పుల వెంకటేశ్వరరావు, చిరంజీవి, నల్లమల ప్రతాప్, పొదిల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## చదువు ద్వారానే మంచి భవిష్యత్..

### యూనివర్సల్ కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్

**తల్లాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి న్యూస్):**




సమాజంలో విద్యార్థులు తమ భవిష్యత్ బంగారుమయంగా తీర్చిదిద్దబడాలంటే చిన్ననాటి నుండే మంచిగా చదువుకోవడం అలవాటు చేసుకోవాలని తల్లాడ యూనివర్సల్ విద్యాలయం కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్ సూచించారు. గురువారం స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలుసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు బట్టీ విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. ప్రతిఒక్క విద్యార్థులు వారి చదువుకోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, ప్రోగ్రాం కోర్డినేటర్ మోహన్, మనీషా, అరుణ, నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిపై ఎంపీ నామ ఆరా

**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి :**



మధిర టీడిపి మహిళా నాయకురాలు మన్నేపల్లి రత్నకుమారి భర్త, రిటైర్డ్ ఏఎస్ఐ ప్రసాద్ గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం - వైరా ప్రధాన రహదారి లో కొణిజర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు .కాగా గురువారం బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ , ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు రత్నకుమారి కి ఫోన్ చేసి ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసాద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అలానే వారి కుమారుడు శరత్ తో కూడా మాట్లాడి ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

## ఎస్ఎస్ల్యాబ్ ఓనర్ దివాళా పిటిషన్ దాఖలు

**ఖమ్మం లీగల్ , ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి**

ఖమ్మం పట్టణం , లెనిన్ నగర్ చెందిన మడిపల్లి స్టాలిన్ మొత్తం 18 మందిని ప్రతివాదులుగా చూపిస్తూ మొత్తం రూ.75 లక్షలకు దివాళా పిటిషన్ ధాఖలు చేశాడు. దివాళా దారుడు ఖమ్మం పట్టణంలో ఎస్ ఎస్ ల్యాబ్ పేరుతో రక్త పరిక్షలు చేసే వాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడం కోసం బంధువులు దగ్గర , స్నేహితులు దగ్గర అధిక వడ్డిలకు అప్పులు తీసుకుని ఈ వ్యాపారన్ని అభివృద్ధి చేసినాడు. ఈ వ్యాపారం సరిగా నడవక పోవడంతో, నష్టం రావడం తో రుణ దాతల నుండి ఓత్తిడి అధికమవడంతో గత్యంతరం లేని పరిస్థితి లో మొత్తం 18 మందిని ప్రతివాదులు గా చూపిస్తూ ఖమ్మం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లో తన న్యాయవాది ద్వారా దివాళా పిటిషన్ దాఖలు చేశాడు.

## ఈనెల 29 న్యాయవాదుల సభ్యత నమోదుకు చివరిరోజు

**ఖమ్మం లీగల్, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి**

ఖమ్మం బార్ అసోసియేషన్ లో 2023-24 కు సభ్యత్వ నమోదు కు ఈ నెల 29 ఆఖరి రోజు అని తర్వాత వచ్చే సభ్యత్వ నమోదు తీసుకొన బడవని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు తెలిపారు. మార్చి చివరి వారంలో ఎన్నికలు జరగనున్నందున పోటీ చేసే అభ్యర్థులు సభ్యత్వ నమోదుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే అధ్యక్ష పదవికి స్వామి రమేష్ కుమార్ , చిలుకూరి స్వర్ణకుమారి, నెరెళ్ళ శ్రీనివాసరావులు పోటీ పడుతున్నారు. కార్యదర్శి పోస్ట్ కి చింతనిప్పు వెంకట్ , కొండపల్లి శ్రీనివాస్ పోటీ పడుతున్నారు. పోటీ లో ఉన్న అభ్యర్థులు న్యాయవాదులను ప్రత్యక్షంగా కలిసి ఓట్లను అభ్యర్థి స్తూన్నారు. కొందరు ఆత్మీయ సమ్మేళనం పేరు తో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.

### సూత్రధారులే పాత్రదారులు అనేలా బ్రాహ్మణపల్లి సహకార సంఘ

# తిరుమల రావుపై బురద జల్లే ప్రయత్నం మానుకోండి

### బ్రాహ్మణపల్లి పాలకవర్గ సభ్యులు

**బోనకల్, ఫిబ్రవరి 21,ప్రజాజ్యోతి:**
రాపల్లి మాజీ సర్పంచ్ తిరుమలరావు పై పత్రికలో వచ్చిన కథనం చూసి బాధపడ్డమని సొసైటీ లాభర్జనలో నడవడానికి తిరుమలరావు విశేషమైన కృషి చేసినట్లు బ్రాహ్మణపల్లి సహకార సంఘం పాలకవర్గం పత్రికా ప్రకటనలో తెలిపారు.వివరాలలోకి వెళ్తే బ్రాహ్మణపల్లి రాపల్లి గ్రామ సహకార సంఘం ఆనాడు మాజీ సర్పంచ్ మందడపు తిరుమలరావు తో పాటు రెండు గ్రామాల పెద్దలతో కలిసి సుదీర్ఘంగా చర్చించి సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది... కొలువుతీరిన కొత్త పాలకవర్గం గతంలో సీఈఓ గా పని చేసినటువంటి నారగాని వెంకటేశ్వర్లు అనే వ్యక్తి భారీగా సొసైటీ లో ధనాన్ని దుర్వినియోగం చేసి ప్రక్కదారి మళ్లించాడు... ఆ కుంభకోణాన్ని బయటపెట్టిన పాలకవర్గం, సీఈఓ వెంకటేశ్వర్లును తొలగించడం జరిగింది.వెంటనే తాత్కాలిక సీఈఓ గా చేపూరి నాగరాజుని నియమించడం జరిగింది. కొంతమంది 26-10-2020 అనేక సార్లు సొసైటీ మీద తప్పుడు కథనాలు రాయించారు.తాజాగా ది 20-02-2024 న సొసైటీలో జరిగిన పాలకవర్గ సమావేశంలో గతంలో భారీ కుంభకోణానికి అవినీతికి పాల్పడిన సీఈఓ నారగాని వెంకటేశ్వర్లని మళ్లీ నియమించాలని (నారగాని వెంకటేశ్వర్లు గతంలో సిపిఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ పనిచేయడం గమనార్హం) ఆ డైరెక్టర్ శత విధాలుగా ప్రయత్నం చేస్తూ, నారగాని వెంకటేశ్వర్లునే ఉంచాలని వాదించగా,తోటి సభ్యులతో పట్టుబట్టగా,70 లక్షలు రూపాయలు ( ఇందులో ఎవరి వాటా ఎంతో అని ప్రజలు చర్చించుకుంటున్నారు )అవినీతి చేసిన ఆ సీఈఓ ని ఎలా మరలా కొనసాగిద్దాం అని, అది మన సొసైటీ భవిష్యత్తుకి మాయని మచ్చ అవుతుందని అతన్ని నియమించడం కుదరదని డైరెక్టర్ తోట వెంకటేశ్వర్లు,గొల్లమందల కృష్ణవేణి లు సిపిఐ కి చెందిన ఆ డైరెక్టర్ తో గంటసేపు తీవ్రవాగ్వాదం జరిపి సీఈఓ గా వెంకటేశ్వర్లు నియామకాన్ని తిరస్కరించి బయటికి వచ్చారు.ఇందులో ఎటువంటి రాజకీయ పార్టీల ఒత్తిడి గాని,ప్రాధ్భలం గాని లేదని దీనిని కావాలని చాలా రోజుల నుండి పొంచి ఉన్న ఆ డైరెక్టర్ పత్రికా ముసుగులో ఉన్న విలేకరి,తిరుమలరావు ఉండగా తమ ఆటలు సాగవని అక్కసుతోని,కక్ష్య పూరితంగా కావాలని మందడపు తిరుమలరావుపై బురదజల్లే ప్రయత్నం చేస్తూ రెండు గ్రామాల మధ్య వైరాగ్యాలు సృష్టిస్తూ,అసత్యాలు తప్పుడు వార్తలు ప్రచురించారు.తిరుమలరావు యొక్క పార్టీ కమిట్మెంట్,అతను నీతి నిజాయితీపరుడని,అతనిపై కావాలనే విష ప్రచారం చేస్తున్నారని,మా సొసైటీకి ఎటువంటి ఇబ్బందులు వచ్చిన ధాన్యం కొనుగోలు,తరలించే విషయంలో ఎల్లవేళలా రైతులకు ఆటంకం కలగకుండా సహకరించిన ఉన్నతమైన వ్యక్తి అని పార్టీలకు అతీతంగా రెండు గ్రామాల ప్రజలు బహాటంగానే చర్చించుకోవడం కోసమెరపు..బ్రాహ్మణపల్లి సహకార సంఘం పై,మాజీ సర్పంచ్ తిరుమలరావు పై పత్రికలో వచ్చిన కథనం చూసి బాధపడ్డమని సొసైటీ లాభర్జనలో నడవడానికి తిరుమలరావు విశేషమైన కృషి చేసినట్లు బ్రాహ్మణపల్లి సహకార సంఘం పాలకవర్గం పత్రికా ప్రకటనలో తెలిపారు.

## బొప్పారం గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



చింతకాని, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి
ఈరోజు చింతకాని మండలం బొప్పారం గ్రామంలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క గారి ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో.. చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ. బొప్పారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది.?ఈ కార్యక్రమం లో...చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివశంకర్,పందిళ్ళపల్లి ఎంపిటిసి ఓర్సు వీరభద్రం,బొప్పారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ అలీం, జోన్ ఇన్ చార్జి చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు సట్టువెంకటేశ్వర్లు, పానకాల రాంబాబు, షేక్ మజీద్ షేక్ ఆదాం సాహెబ్, సట్టు రామలింగయ్య, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు చిర్రా సుబ్బయ్య, జొనెబోయిన వెంకటేశ్వర్లు, కూరపాటి రాము బొప్పారం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**బోనకల్, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి:**
చలో ఢిల్లీ రైతుల కార్యక్రమంలో రైతులపై హర్యానా పోలీసులు కాల్పులు చేయడం, యువ రైతు మృతి పట్ల నిరసిస్తూ గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మను వైరా-మధిర ప్రధాన రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ.. చాలాకాలంగా పెండింగ్లో ఉన్న డిమాండ్ల పరిష్కారానికి రైతులు ఆందోళనబాట పట్టిన విషయం తెలిసిందెన్నారు. కేంద్ర మంత్రుల బృందం తో జరిగిన నాలుగో విడత చర్చలు విఫలం కాగా, రైతులు తన 'ఢిల్లీ చలో ర్యాలీని తిరిగి చేపట్టడంతో, పంజాబ్, హర్యానా సరిహద్దులైన ఖనౌరీ, శంభు పాయింట్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొందన్నారు. ఖనౌరీలో రైతులపై హర్యానా పోలీసులు విరుచుకుపడ్డారుని, తీవ్రంగా గాయపడిన ముగ్గు రు రైతులను స్థానికులు సమీపంలోని రాజేంద్ర అసుపత్రికి తరలించారని, అప్పటికే శుభక్కరమ్(21) మృతి చెందాడరన్నారు.పంటలకు మద్దతు ధర కావాలని రైతులు శాంతియుతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని కాల్పులు చేయటం దుర్మార్గమన్నారు.పది సంవత్సరాల మోడీ పాలనలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దేశ వ్యాప్తంగా ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబించడం చాలా బాధాకరమని విచారణ వ్యక్తంచేశారు. సోమనాథన్ సిఫారస్ ప్రకారం పంటలకు మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు యంగల కరుణాకర్, య%శీ%గల వెంకటమ్మ, సునీత, సుజల మండల రైతు సంఘం నాయకులు తోటపల్లి కోటి, చావా రామకృష్ణ మాతంగి జనార్దన్ రావు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు యంగల ఉజ్వల్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల కోసం వ్యవసాయ రంగం తాకట్టు

**-రైతుల పై మోడీ ప్రభుత్వ దమనకాండ - వామపక్షాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**



**ఖమ్మం , ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి**
వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టేందుకు మోడీ యత్నిస్తున్నారని ఈ క్రమంలోనే రైతాంగం పై హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని వామపక్షాల నేతలు ఆరోపించారు. రైతులపై కేంద్ర ప్రభుత్వ హింసాత్మక చర్యలు, కాల్పులకు వ్యతిరేకంగా గురువారం వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ కార్పొరేట్ సంస్థల చుట్టంగా మారి వారి కోసం దేశాన్ని కూడా తాకట్టు పెట్టేందుకు వెనుకాడడం లేదన్నారు. ఈ క్రమంలోనే చిన్న, సన్నకారు రైతులను భూమి నుంచి బయటకు పంపేందుకు ప్రణాళిక తయారు చేశారని ఆరోపించారు. మూడు నూతన సాగు చట్టాలను తీసుకు వచ్చిన మోడీ రైతులకు తీవ్ర ఇబ్బందులు సృష్టించాలని ప్రయత్నించారని రైతాంగ పోరాటాలతో కాస్త -వెనకడగు వేసిన ఇప్పుడు దొడ్డిదారిన మరో ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం నూతన సాగు చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నెల రోజులుగా స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని, పంటలకు మద్దతు -ధర ప్రకటించాలని, బీమా సౌకర్యం కల్పించాలనే పలు డిమాండ్లతో ఆందోళన చేస్తున్న రైతులపై హింసాత్మక చర్యలకు పాల్పడి 'కాల్పుల వరకు తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు సంబంధించిన కోటాను కోట్ల రూపాయలు రద్దు చేసిన మోడీకి రైతాంగ సమస్యలంటే ఎందుకు నిర్లక్ష్యమని ప్రసాద్ ప్రశ్నించారు. హర్యానా రైతు శుభకరణ్ సింగ్ పోలీసుల కాల్పుల్లో మరణించాడని ఆయన మరణానికి ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. చారిత్రాత్మక రైతాంగ పోరాటం నిర్వహిస్తున్న రైతులను హింసిస్తే బిజెపికి నూకలు చెల్లినట్లేనన్నారు. మద్దతు ధర, రుణ విమోచన, సాగు చట్టాల ఉప -సంహరణ జరిగేంత వరకు పోరాటాన్ని విరమించేది లేదని ప్రసాద్ స్పష్టం చేశారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి -గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తుపాకి తూటాలకు గురైన రైతు కుటుంబానికి అన్ని విధాలా న్యాయం చేయాలని -డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను పరిష్కరించక పోతే తగు ఫలితం అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు. సిపిఎం అనుబంధ రైతు సంఘం కార్యదర్శి మాదినేని రమేష్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలను బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని రానున్న ఎన్నికల్లో రైతుల దమ్ము ఏమిటో చూపించాలని రైతులను కోరారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ -దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, తాటి -వెంకటేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు ఆవుల అశోక్, జి. రామయ్య, సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, గాదె లక్ష్మి నారాయణ, రామకృష్ణ, శ్రావణ్, మందా వెంకటేశ్వర్లు, మంగతాయి, ఝాన్సీ, సిపిఎం నాయకులుమీరా, పిడిఎస్యు నాయకులు ఆజాద్, న్యూడెమోక్రసీ నాయకులు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# ఇది సిసి రోడ్డేనా!

## గుంపెళ్ళగూడెంలో సిసి రోడ్డు పరిస్థితి అధ్వానం



**కారేపల్లి, ఫిబ్రవరి22, ప్రజా జ్యోతి**
సింగరేణి మండల పరిధిలోని గుంపెళ్ళగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి ఇబ్బందికరంగా ఉండటంతో ప్రజల అనేక విన్నపాల మేరకు సుమారు 90 మీటర్ల మేర,సుమారు నాలుగు లక్షల రూపాయల గ్రామపంచాయతీ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సిసి రోడ్డు నిర్మాణం చేసి రెండు సంవత్సరాలైనా కాకముందే రోడ్లపైన కంకర తేలి కనిపిస్తోంది. అసలు ఇది సిసి రోడ్డా ..? లేక కేవలం కంకర మిక్సర్ పోసి వదిలేసారా..? అనే విధంగా దర్శనమిస్తుంది. గుత్తేదారు కాసుల కక్కుర్తిలో నాణ్యతలేని మెటీరియల్ ఉపయోగించడంతోనే ఇలా జరిగింది అని ప్రజలు బహిరంగంగానే పేర్కొంటున్నారు. ఇలాంటి గుత్తేదారులను అధికారులు ప్రోత్సహించడం వల్లనే ఇలా ప్రభుత్వ సొమ్ము వృధా అవుతుంది అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ రోడ్డుకు బిల్లు చెల్లించలేదని పంచాయతీ కార్యదర్శి నాగేష్ పేర్కొన్నారు. కంకర తేలిన రోడ్డుకు ఇప్పటికే బిల్లుల చెల్లింపు కొరకు ఎంబి రికార్డు చేశారు. అయితే రోడ్డు బిల్లుల చెల్లింపులో భాగంగా నాణ్యత పరిశీలించి ఎంబి రికార్డు చేయాల్సిన అధికారి పరిశీలించకుండానే ఎంబి రికార్డు చేశారా..? లేక సదరు రోడ్డును ఎంబి రికార్డు చేయడానికి ఏమైనా తీసుకున్నారా..?అనే అంశం ఉన్నతాధికారులు విచారణ చేస్తే బయటకు వచ్చే అవకాశం ఉంది.

# రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

**అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)**

**ఏన్కూర్ ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి**
రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలోని అధికారులు మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఆర్ఐ నవీన్,సర్వేయర్ గురువేష్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఐఏఎల్ మహాసభల విస్తృత ప్రచారం



ఖమ్మం సిటీ, ఫిబ్రవరి,22: ప్రజా జ్యోతి
ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) మహాసభల విజయవంతానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో ప్రచారం నిర్వహించిన ఐఏఎల్ నాయకులు గురువారం ఖమ్మం న్యాయస్థానంలో ప్రచారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో న్యాయవాదులు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరాడు. ఐఏఎల్ ఉమ్మడి జిల్లా మహాసభ ఈనెల 24న శనివారం ఖమ్మంలోని డిపిఆర్సి భవన్లో జరుగుతుందని మహాసభకు ముఖ్య అతిథిగా జస్టిస్ వి.చంద్రకుమార్, భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్ తో పాటు ఐఏఎల్ నాయకులు బొమ్మగాని ప్రభాకర్, పోట్ల మాధవరావు తదితరులు హాజరు కానున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ సీనియర్ నాయకులు పెమ్మసాని పట్టాభి, ఓరుగంటి శేషగిరి, జాగర్లముడి రంజిత్కుమార్, కొల్లికొండ శరత్ కుమార్, మేకల నవీన్, రావి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 594 మందిపై కేసులు నమోదు

**- విస్తృతంగా పోలీస్ పెట్రోలింగ్ , నిర్జన ప్రాంతాలలో తనిఖీలు**

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి**
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 594 మందిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేసి న్యాయస్థానంలో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన,చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పెర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ.. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ వీధుల్లో సంచరించడం, ప్రజలను ఇబ్బంది పెట్టడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం,ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై నిరంతరం నిఘా వుంటుందని తెలిపారు.

## గురుకుల అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ శంకుస్థాపన

**ఏన్కూర్ ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి**



అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.గురువారం ఏనుకూరులోని బాలుర గురుకుల విద్యాలయం ప్రహరీ గోడ, డార్మెటరీ,సిసి రోడ్ల శంకుస్థాపన తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. వీటిని 34 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన,గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. నాణ్యతయుతంగా అభివృద్ధి పనులు జరుగుతయన్నారు . విద్యార్థులు పట్టుదలతో శ్రమించి నూరు శాతం ఉత్తీర్ణత శాతం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి బాదావత్ బుజ్జి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఎండిఓ రమేష్,వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.